హసన్‌పర్తి : ఓటరుకు స్లిప్పులు అందజేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

నల్లబెల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, బీఆర్‌ఎస్ నాయకులు

గీసుగొండలో పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నర్సంపేట రూరల్ : చంటిపాపను ఎత్తుకొన్న పీసీ

పట్టభద్రుల ఉప ఎన్నిక ప్రశాంతం

- వరంగల్ జిల్లాలో 70.83, హనుమకొండలో 71.21 శాతం పోలింగ్ నమోదు
- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- డీఆర్ సెంటర్‌కు బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ముగిసింది. పలు చోట్ల చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. వరంగల్ ఏవీవీ కళాశాల పోలింగ్ కేంద్రం వద్ద టెంట్లు తొలగించటంపై బీఆర్‌ఎస్, బీజేపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అలాగే, కరీమాబాద్ పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బులు పంచుతున్నారని పరస్పరం పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేశారు. ఉదయం 7 గంటలకు ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను పరిశీలించిన తర్వాత అధికారులు సీల్ వేశారు. 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. సాయంత్రం నాలుగు గంట ల వరకు క్యూలో ఉన్న పట్టభద్రులకు ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన 59 పోలింగ్ కేంద్రాలల్లో 43,812 మంది ఓటర్లకు గాను 70.83 శాతం మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య వరంగల్ కలెక్టరేట్‌లోని డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ (డీఆర్‌సీ)కు తరలించారు. కాగా, వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద పోలింగ్ సరళిని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరిశీలించారు. అలాగే, కాశీబుగ్గ జంక్షన్, వివేకానంద కళాశాల ప్రాంగణంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. పర్వతగిరిలో పోలింగ్ సరళిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరిశీలించి, కార్యకర్తలను ఓటర్లను కలిశారు. అలాగే, రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు వర్ధన్నపేటలోని పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్ సందర్శించారు. జిల్లా రిటర్నింగ్ అధికారి పీ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో శ్రీనివాస్ జిల్లాలో జరిగిన పట్టభద్రుల పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. నర్సంపేటతో పాటు నెక్కొండలో ఎన్నికల సరళిని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. నర్సంపేట మండలంలో 74 శాతం ఓటింగ్ నమోదైంది. చెన్నారావుపేట మండలంలో సాయంత్రం 4 తర్వాత 3 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన యువతిని అధికారులు పోలింగ్ కేంద్రంలోకి అనుమతించక పోవడంతో ఓటు వేయకుండానే వెనుతిరిగింది. నెక్కొండ మండలంలో 71.90 శాతం పోలింగ్ నమోదుకాగా, నల్లబెల్లి మండలంలో 1,807 మందికి 1,259 ఓట్లు పడ్డాయి. నల్లబెల్లి జడ్పీ పాఠశాలలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నతో పాటు పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఖానాపురంలో 75.74 శాతం ఓటింగ్ నమోదైంది. మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లను బీఆర్‌ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి సందర్శించారు. ఆయన వెంట ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మస్తాన్, ముచ్చా యాదగిరిరావు ఉన్నారు. వర్ధన్నపేట మండలంలో 77.72 శాతం నమోదైంది. రాయపర్తి మండలంలో పోలింగ్ సజావుగా సాగేందుకు తహసీల్దార్ ఎం శ్రీనివాస్ పర్యవేక్షణ చేపట్టగా వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ జీడీ సూర్య ప్రకాశ్, ఎస్సై వడ్డే సందీప్‌కుమార్ బందోబస్తును నిర్వహించారు. హసన్‌పర్తి మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు ఓటర్లకు టెంట్లు, తాగునీటి వసతులు కల్పించారు. డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్, సాంబయ్యానాయక్, ఏ రవీందర్, పీ శ్రీధర్, పార్టీ మండల అధ్యక్షుడు రజినీకుమార్ పాల్గొన్నారు. పర్వతగిరిలో 1,742 మం దికి 1,301 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఐనవోలు మండలంలో 76.48 శాతం ఓటింగ్ నమోదైంది. కాగా, టెంట్లు సరిగా ఏర్పాటు చేయకపోవడంతో ఓటర్లు ఎండలో ఇబ్బందులు పడ్డారు.

కాజీపేటలో ఎన్నికల సరళిని తెలుసుకుంటున్న రాకేశ్‌రెడ్డి

కాశీబుగ్గ :తిలక్‌రోడ్డులో కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే నరేందర్

హనుమకొండ జిల్లాలో..

ఎమ్మెల్సీ పోలింగ్ హనుమకొండ జిల్లాలో 71.21శాతం నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. జిల్లాలో మొత్తం 31,141 మంది పట్టభద్రులు ఓటు వేయగా, అందులో పురుషులు 18,715, మహిళలు 12,426 మంది ఉన్నట్లు వివరించారు. పోలింగ్ అనంతరం పోలీస్ భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్‌లు, ఇతరుల ఎన్నికల సామగ్రిని అధికారులు, సిబ్బంది హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని రిసెప్షన్ కేంద్రంలో అప్పగించారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆత్మకూరు మండలంలోని 16 గ్రామాల్లో 1,890 మంది పట్టభద్రులు ఉండగా, అందులో 1,492 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం రెండు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మొత్తం 78.60 శాతం ఓట్లు పోలైనట్లు తహసీల్దార్, మండల సెక్టార్ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా, ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ సందర్శించారు. పోలింగ్ తీరుపై మండల సెక్టార్ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, సీఐ క్రాంతి కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు. దామెర మండలంలో 1,331 మంది పట్టభద్రులు ఉండగా, 1,007 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 671 పురుషులు, 336 మహిళలు ఉన్నారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండల కేంద్రంలో పోలింగ్ తీరును పరిశీలించారు. ఎస్సై కొంక అశోక్ బందోబస్తు నిర్వహించారు. కాజీపేట పట్టణంలోని ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌ను బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి పరిశీలించారు. 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బీఆర్‌ఎస్ నాయకులు గబ్బెట శ్రీనివాస్, శిరుమల్ల దశరథం, పాలడుగుల శివకుమార్, నయీం జుబేర్, అఫ్జల్, దువ్వ కనుక రాజు, మర్యాల కృష్ణ, సుంచు అశోక్, తేలు సారంగపాణి, బస్వ యాదగిరి, సోనీ, వెనిశెట్టి రఘు, దానం, పర్వీనా బేగం, నరేశ్, మైలారం శంకర్ పాల్గొన్నారు. ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 34, 35, 36 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయగా మొత్తం 1,710 మంది ఓటర్లకుగాను 1,413 మంది తమ ఓటు హక్కు వినియోగించుకుకున్నారు. ధర్మసాగర్, వేలేరు మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులను కలిసి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. వేలేరు మండలంలో మొత్తం 706 ఓటర్లు ఉండగా 561 ఓట్లు పోల్ అయ్యాయి. శాయంపేట మండలంలో 77.09 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండలంలో 1,908 మంది పట్టభద్రులు ఉండగా 1,471 మంది ఓటు వేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ తీరును పరిశీలించారు. పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ బందోబస్తు పర్యవేక్షించారు. ఎస్సై ప్రమోద్, పోలీసులు కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహించారు. గీసుగొండ జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలో మొత్తం 4 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. మండలంలోని 21 గ్రామాలతోపాటు గ్రేటర్ వరంగల్ 15, 16 డివిజన్లలోని మొత్తం 2,965 మంది పట్టభద్రుల్లో 2,363 మంది ఓటు వేయగా, 79శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ రియాజుద్దీన్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గీసుగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించారు. జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, పార్టీ మండల కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు శిరిశే శ్రీకాంత్, పూంద్రు జైపాల్‌రెడ్డి, బోడకుంట్ల ప్రకాశ్, నాగేశ్వర్‌రావు, మంత రాజయ్య, గోలి రాజయ్య, రఘు, కట్టయ్య, రాజేందర్, మోతీలాల్, యుగేందర్, ప్రమోద్ పాల్గొన్నారు. సంగెం మండలంలో 2,576 మంది ఓటర్లు ఉండగా 2,026 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 1,361 మంది కాగా మహిళలు 665 మంది ఉన్నారు. 78.64శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మామునూరు ఏసీపీ తిరుపతి పోలింగ్ సరళితో పాటు బందోబస్త్ నిర్వహిస్తున్న సిబ్బందికి సూచనలు చేశారు. తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, ఎస్సై నరేశ్ పాల్గొన్నారు. కాగా, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంగెంలో పోలింగ్ సరళిని పరిశీలించారు. బీఆర్‌ఎస్ శ్రేణులతో మాట్లాడారు. నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి, సంగెం సొసైటీ చైర్మన్ కుమారస్వామియాదవ్, సాగర్‌రెడ్డి, అనిల్, బాబు, కోడూరి సదయ్య, శరత్, నాగార్జునశర్మ, గోవర్ధన్‌గౌడ్, కె.మొగిలి, మన్సూర్ అలీ, యార బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : బారులు తీరిన గ్రాడ్యుయేట్ ఓటర్లు

ఇస్లామియా కళాశాలలో ఓటేసిన మాజీ తహసీల్దార్లు

శాయంపేట : క్యూలో ఉన్న పట్టభద్రులు

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD
O.S.2971 of 2021
Between:
Union Bank of India, [A Govt. of India undertaking] [formerly] Andhra Bank Credit card Division rep. by its, Senior Manager Koti, Sultan Bazar, Hyderabad. ...Plaintiff.
And
Mr.G.Jagath Jyothi, S/o, Mr. G.P. Isaac, H.no. 1-1-1020, Siddartha Nagar, Fathima nagar, Kazipet,Warangal-506003.
or
Mr.G Jagath Jyothi, S/o, Mr.G.P.Isaac, Senior Assistant, Dept of Employment & Training, Govt. ITI for Girls, Mulugu X Roads, Warangal - 506007. ...Defendant.
Whereas the above named Plaintiff has filed the above suit O.S.No. 2971 of 2021 on the file of Hon'ble II Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 3,64,776.50 pertaining to your credit card no. 4373-7820-0279-7003. You are therefore directed to appear in person or through Advocate on 12.6.2024 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.
(AS PER THE COURT ORDER)
Sd/- **M.V. Nagaraj, V.V.S. Annaram**
Counsel for Plaintiffs. H.No. 1-1-336/18, Chikkadapalli/Hyderabad. Cell:98496-66587

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్లు పోయినవి
అన్నమనేని అప్పారావు, S/o. **దేవేందర్ రావు,** R/o. గ్రా.: చెన్నారం, మం. వర్ధన్నపేట, Doc. No. 87/2006, వ్యవసాయ భూమి SRO వర్ధన్నపేట, గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్లు చెన్నారం నుండి వర్ధన్నపేటకు వెళ్లే మార్గ మధ్యలో పోయినవి. దొరికినవారు సంప్ర.
9652605579

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

WANTED
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జరిమానా

కాశీబుగ్గ, మే 27 : వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తనిఖీలు నిర్వహించి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 27 మందికి రూ.36,600 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన నలుగురికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.4వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

కబ్జా కోరల్లో పాపయ్యపేట ఊర చెరువు

కాపాడాలని రైతులు, గ్రామస్తుల విన్నపం

చెన్నారావుపేట,మే 27 :మండలంలోని పాపయ్యపేట శివారులోని ఊర చెరువు శిఖం భూములను కొందరు ఆక్రమించుకుంటున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు శిఖం భూమిని గ్రామంలోని కొందరు ముదిరాజ్ కులస్తులు ఆక్రమించుకున్నారని రైతులు తెలిపారు. ఆదివారం రాత్రి జేసీబీ సాయంతో చెరువులోని మట్టి తవ్వి ఆక్రమించుకున్న భూమిలో పోసి చదును చేసినట్లు తెలిపారు. దీనిపై అధికారులు స్పందించి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కబ్జా చేసిన భూమిలో మట్టి పోసి చదును చేసిన ఆక్రమణ దారులు

నూతన భవనంలోకి ఫెడరల్ బ్యాంక్

కాశీబుగ్గ, మే 27 : ఖాతాదారుల సౌకర్యార్థం నగరంలోని గోపాలస్వామి గుడి దగ్గర ఉన్న ఫెడరల్ బ్యాంక్‌ను పోచమ్మమైదాన్‌లోని నూతనంగా నిర్మించిన మార్క్స్ ఫ్యాషన్స్ భవనంలోకి మార్చినట్లు మేనేజర్ రియాజుద్దీన్ తెలిపారు. సోమవారం నూతన భవనంలో ఏర్పాటు చేసిన బ్యాంకు కార్యాలయాన్ని ఐఎఫ్‌ఎస్ అధికారి భీమానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు అన్ని రకాల సేవలు అందించాలని సూచించారు. బ్యాంకు శాఖతో పాటు ఏటీఎం, సేఫ్టీ లాకర్ సిస్టమ్ కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో ఫెడరల్ బ్యాంకు ఏరియా హెడ్ సాయికృష్ణ, సీఏ సత్యనారాయణ పూజారి, మహ్మద్ అలీ, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే..

రోడ్డుపై ప్రమాదకరంగా గుంత ■ పట్టించుకోని అధికారులు

గిర్మాజీపేట, మే 27 : బట్టలబజార్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో ప్రధాన రహదారి మలుపు వద్ద ప్రమాదకరంగా గుంత ఉండడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బల్దియా సిబ్బంది డ్రైనేజీ మరమ్మతు కోసం రోడ్డును తవ్వి, గుంత తీసి, వ్యర్థాలను రోడ్డుపై వేసినట్లు స్థానికులు తెలిపారు. గుంతను పూడ్చకుండా వదిలివేయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, గుంతను పూడ్చాలని కోరుతున్నారు.

రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంత

బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

పరకాల, మే 27: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేశారని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పట్టభద్రుడిని నేరుగా కలిసి ఓటును అభ్యర్థించారని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలిచిన వారికి తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని పేర్కొన్నారు.

'గొర్రెల పంపిణీ ఊసే లేదు'

శాయంపేట, మే 27 : గొర్రెల పంపిణీకి బదులు నగదు బదిలీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఐదు నెలలైనా ఆ ఊసే లేదని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోటు రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ గొర్రెల కోసం డీడీలు కట్టి రెండేళ్లవుతోందని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో గొల్లకురుమలకు గొర్రెల పంపిణీకి బదులు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి ప్రభుత్వం గొర్ల పంపిణీపై మాట్లాడకపోవడం దారుణమన్నారు. దీనిపై మంగళవారం హనుమకొండ జేడీ కార్యాలయం వద్ద ఎంజీఎం సెంటర్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు చెప్పారు. దీనికి సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కిల్లె గోపాల్, ఉడుత రవీందర్, ప్రొఫెసర్లు, రాష్ట్ర నాయకులు రానున్నట్లు వివరించారు.

తనిఖీలు

ఐనవోలు, మే 27: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఏవో అడుప కవిత సోమవారం తనిఖీలు చేపట్టి, రికార్డులను పరిశీలించారు. పత్తి విత్తనాలను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. ఆమె వెంట ఏఈవో తదితరులు ఉన్నారు.

శాయంపేటలో..

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక, గట్లకానిపర్తి తదితర గ్రామాల్లో విత్తన దుకాణాలను ఏవో గంగాజమున సోమవారం తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పలు గ్రామాల్లో విత్తనాలు కొనుగోలు చేసేముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఏఈవోలు రజా, శివ, రాకేశ్, అర్చన, రైతులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, మే 27 : మండలంలోని బురహాన్‌పల్లిలో సోమవారంమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించారు. గ్రామంలో అనారోగ్యంతో ఇంతల కౌశమ్మ మృతి చెందగా ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

నాలాల పూడికతీత పనులను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

పూడికతీతను సమర్థవంతంగా నిర్వహించాలి

వరంగల్, మే 27 : గ్రేటర్ పరిధి నాలాల్లో పూడికతీత పనులను సమర్థవంతంగా నిర్వహించాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె పోతననగర్, ఇండోర్ స్టేడియం వెనుక ఉన్న నాలాల్లో పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెద్దమ్మగడ్డ పాలెం పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వరద సాఫీగా వెళ్లేలా నాలాల్లో పూడికతీత పనులు చేయాలన్నారు. పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్, ఏఈ రాగి శ్రీకాంత్ పాల్గొన్నారు.

గీతకార్మికుడిని పరామర్శిస్తున్న మోకుదెబ్బ నాయకులు

'గీత కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలి'

నర్సంపేట రూరల్, మే 27 : కల్లు గీత కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చైర్మన్‌తో పాటు పూర్తి కమిటీని నియమించాలని గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని లక్నెపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు కత్తి విక్రమ్‌గౌడ్ ఇటీవల తాటిచెట్టు పైనుంచి కిందపడి తీవ్రగాయాలపాలు కాగా, గౌడ సంఘం నాయకులు సోమవారం అతడిని పరామర్శించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ కల్లుగీత కార్పొరేషన్‌కు ప్రభుత్వం రూ.500కోట్లు కేటాయించాలన్నారు. పెండింగ్ ఎక్స్‌గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో గోపగాని వెంకటేశ్వర్లు, మర్ధ సురేశ్, గౌడిశాల అశోక్, కిరణ్, రమేశ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

చెన్నారావుపేట, మే 27 : మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన దుడ్డె శోభన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అతడి చిన్ననాటి మిత్రులు, గ్రామస్తులు కలిసి రూ.55వేల నగదును సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో కంది మాధవరెడ్డి, మల్లయ్య, నాపెల్లి సంపత్, మంకు కర్ణాకర్, వలస శ్యామ్, చిట్టె రవి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఇంటర్ గురుకులాల్లో దరఖాస్తులు

శాయంపేట, మే 27 : ఎస్సీ గురుకులాల సొసైటీ పరిధిలోని నాన్ సీఈవో విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్‌లో మిగిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భూపాలపల్లి(శాయంపేట) బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణిదేవి సోమవారం తెలిపారు. గురుకులాల సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మి ఆధ్వర్యంలో దరఖాస్తులు కోరుతున్నామని, టెన్త్ ఉత్తీర్ణులైన వారు ఈనెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఒకేషనల్ కోర్సుల్లో సీట్లు ఉన్నట్లు తెలిపారు.

బ్యాలెట్ బాక్స్‌లను పరిశీలించిన కలెక్టర్

ఖిలా వరంగల్, మే 27 : ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ప్రత్యేక బందోబస్తు మధ్య వరంగల్ కలెక్టరేట్ ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్‌కు తరలించారు. ఈ బాక్సులను కలెక్టర్ పీ ప్రావీణ్య పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన భద్రత మధ్య బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని నల్గొండకు తరలించనున్నట్లు పేర్కొన్నారు.

టెక్స్‌టైల్ పార్క్ సొసైటీ అధ్యక్షుడిగా శ్రీరాములు

మడికొండ, మే 27: మడికొండ శివారులోని మినీ కాకతీయ టెక్స్‌టైల్ పార్క్ సొసైటీ అధ్యక్షుడిగా ఊరుగొండ శ్రీరాములు ఎన్నికయ్యారు. 364 మంది సభ్యులున్న సొసైటీలో 9 డైరెక్టర్ పదవులకు 23 మంది ఫ్యాక్టరీల యజమానులు పోటీపడ్డారు. ఇందులో శ్రీరాములు ప్యానెల్‌కు చెందిన 8 మంది డైరెక్టర్లు గెలుపొందగా శ్రీరాములు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, కార్యదర్శిగా దార్ల రంగస్వామి, కోశాధికారిగా ఆముదాల జ్యోతి భాస్కర్, ఉపాధ్యక్షుడిగా కూరపాటి విజయ్ కుమార్, డైరెక్టర్లుగా జీ రాధిక, తిరుపతి, లకుం సదానందం, వెంకట్, రామ్, సిద్ధిరాములు, చెడుపాక ప్రభాకర్, ఇంజమూరి ఉపేందర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా కైరంకొండ రవీందర్, సదానందం, శ్రీనివాస్ వ్యవహరించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

శాయంపేట, మే 27 : అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై ప్రమోద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గట్లకానిపర్తికి చెందిన పెద్దపెల్లి రవీందర్(44)కు 30గుంటల భూమి ఉంది. వ్యవసాయం చేసుకుని బతుకుతున్నాడు. కూతురు, కుమారుడు ఉన్నారు. కుమార్తె పెళ్లి చేయగా రూ.10లక్షల వరకు అప్పు అయ్యింది. ఎలా తీర్చాలో తెలియక మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో ఈనెల 26న మధ్యాహ్నం ఇంటి వద్ద గడ్డిమందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడి భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న జేసీబీ, ట్రాక్టర్లు

ఏడుగురిపై కేసు నమోదు

పరకాల, మే 27: చెరువు నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్న ఏడుగురిపై కేసు నమోదు చేయడంతో పాటు ట్రాక్టర్లు, జేసీబీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ రవిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. నడికూడ మండలం ధర్మారం శివారు గార్ల చెరువులో కొందరు అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడిచేశారు. మొరాన్ని తరలిస్తున్న భూపాలపల్లి జిల్లా పంబాపూర్‌కు చెందిన పగిడోజు శ్రీను, నడికూడ మండలం ధర్మారానికి చెందిన నక్క ఎర్రన్న, బోయిన మల్లేశ్, ఆకుల రాజమహేందర్, కంఠాత్మకూర్‌కు చెందిన బూస బన్ని, పంబాల రాజు, మరొకరిపై కేసు నమోదు చేసి జేసీబీ, ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

పాలిటెక్నిక్ అధ్యాపకులకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్

హనుమకొండ చౌరస్తా, మే 27: రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లిష్ అధ్యాపకులకు మూడు వారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఈనెల 28 నుంచి నిర్వహిస్తున్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో ఉదయం 11 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు, ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ వాకాటి కరుణ విచ్చేస్తారని, గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, భౌతికశాస్త్ర విభాగాధిపతి ఆచార్య సీజే శ్రీలత, రసాయనశాస్త్ర విభాగాధిపతి ఆచార్య టి. సవితాజ్యోత్స్న, ఇంగ్లిష్ విభాగాధిపతి డాక్టర్ దీపాజ్యోతి వ్యవహరిస్తారని వివరించారు. ఈ ట్రైనింగ్‌లో వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల నుంచి 47 మంది గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లిష్ సబ్జెక్ట్‌ల అధ్యాపకులు పాల్గొంటారని తెలిపారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

సంగెం, మే 27: మండలంలోని కాట్రపల్లికి చెందిన రైతు గాయపు భగవాన్‌రెడ్డి మక్కజొన్న సొప్ప కాల్చుతూ ప్రమాదవశాత్తు మృతి చెందగా, మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం కన్వీనర్ మోర్తాల చందర్‌రావు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రైతు భగవాన్‌రెడ్డి కుటుంబానికి విపత్తు సహాయనిధి రూ.25లక్షలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అనంతరం కాట్రపల్లిలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీరం రాములు, కూస సంపత్‌కుమార్, బల్సుకూరి నర్సయ్య పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

దామెర, మే 27: మండలంలోని దామెర శివారులో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. ఎస్సై కొంక అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. రేగొండ మండలం కనిపర్తికి చెందిన దొడ్డె శంకర్(35) భార్య స్వప్న, తండ్రి ఓదెలుతో కుటుంబ సమేతంగా ఓగులాపురం సైలానీబాబా దర్గాకు రెండు రోజుల క్రితం వచ్చాడు. శంకర్ దర్గా నుంచి ఒంటరిగా దామెర క్రాస్ రోడ్డు సమీపంలోని సిమెంట్ పైపుల తయారీ కంపెనీ వద్ద ఎండ తీవ్రతకు సేదతీరేందుకు లారీ పక్కన పడుకున్నాడు. సాయంత్రం స్థానికులు చూడగా మృతిచెంది ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా చేరుకొని పరిశీలించారు. మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఖానాపురం, మే 27: మండలంలోని బుధరావుపేట శ్రీ భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు హోమాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విశ్వకర్మ లెజెండరీ అవార్డుల ప్రదానం

న్యూశాయంపేట/కమలాపూర్, మే 27: హనుమకొండ జిల్లాకు చెందిన ఇద్దరు విశ్వకర్మ లెజెండరీ అవార్డులు అందుకున్నారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 8వ వార్షికోత్సవం ఈనెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈమేరకు సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న వారికి అవార్డులను ప్రదానం చేశారు. హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్‌కు చెందిన డాక్టర్ శ్రీమంతుల దామోదర్, కమలాపూర్ మండలం ఉప్పల్‌కు చెందిన పూసాల ప్రకాశం ఈ అవార్డులు అందుకున్నారు. డాక్టర్ దామోదర్ జానపద గిరిజన విజ్ఞాన పీఠం తెలుగు విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించాలని రాసిన ఎన్నో వ్యాసాలు పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఆయన రాసిన రెండు గ్రంథాలు వెలువరించారు. పూసాల ప్రకాశం - పూసాల వరలక్ష్మీ ఫౌండేషన్ పేరుతో పేద విద్యార్థులకు సాయం చేస్తున్నారు.

అవార్డు అందుకుంటున్న దామోదర్, పూసాల ప్రకాశం దంపతులు